క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో 33కేవీ ఇంటర్‌లింకింగ్ లేన్లు ఏర్పాటు చేస్తున్నందున 11కేవీ రాళ్లవాగుతండా ఫీడర్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ హబీబ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. సిబ్బందికి ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నరేష్



నియామకపత్రం అందుకుంటున్న నరేష్

వేములపల్లి (మాడుగులపల్లి): మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మండలానికి చెందిన బొంగరాల నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ స్వామి నియామకం పత్రం అందజేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన సేవలను గుర్తించి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించిందని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి సతీష్, వంటిపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 38 దరఖాస్తులు



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 38దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీఓ రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్‌కుమార్, ఏపీఎం బొడ్డు శ్రీనివాస్, ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల డీపీఆర్ ఆమోదించాలి

చండూరు : మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బుర్కల శేఖర్, బుర్కల నవీన్, శంకర్, నగేష్, జంగయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

శివగంగ లిఫ్ట్‌కు నీటి విడుదల



లిఫ్ట్ మోటార్లు ఆన్ చేస్తున్న ఎస్‌ఐ సైదిరెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని వెల్లటూరు శివారులో కృష్ణానదిపై గల శివగంగ ఎత్తిపోతల పథకానికి సోమవారం ఎస్‌ఐ సైదిరెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు సాగు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.వెంకట్‌రెడ్డి, ఎం.సీతారెడ్డి, వి.నారాయణరెడ్డి, డి.వెంకటరెడ్డి, కె.అనిమిరెడ్డి, సీహెచ్.రవి, జె.పుల్లయ్య, ఇంద్రారెడ్డి, రామచంద్రయ్య, పి.గోపయ్య, సుందర మల్లేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంకిరెడ్డి, వీరబాబు, టి.సత్యం, వి.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్ష విధించాలి

హుజూర్‌నగర్ : మహిళలపై అత్యాచారాలను నిరోధించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా వెంటనే కఠిన శిక్షలు అమలు చేయాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి డిమాండ్ చేశారు. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడాన్ని ఖండిస్తూ సోమవారం హుజూర్‌నగర్‌లో జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కోశాధికారి, డాన్స్ మాస్టర్ కస్తాల వీరబాబు, మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పశ్యా పిచ్చమ్మ, షేక్ మీరాబీ ఉన్నారు.

సాగర్‌లో నీళ్లున్నా.. చెరువులకు చేరలే!



ఒట్టిపోయిన యాద్గార్‌పల్లి చెరువు



నీళ్లులేక ఎండిపోయిన ఐలాపురం చెరువు

- సాగర్ ఎడమ కాల్వల పరిధిలో ఎండిపోయిన చెరువులు
- సక్రమంగా లేని ఫీడర్ ఛానళ్లు, మేజర్ కాల్వలు

మిర్యాలగూడ : సాగర్ ఆయకట్టు పరిధిలో మూడు సీజన్‌లో సాగునీరు లేక కరువు పరిస్థితి ఏర్పడ్డాయి. ఈ సీజన్‌లో సాగర్ ప్రాజెక్టుకు భారీ వరద చేరడంతో నిండుకుండలా మారింది. నీళ్లు ఉండి కూడా ఆయకట్టు పరిధిలోని చెరువులకు నీరందకపోవడంతో1 చెరువులన్నీ బోసిపోతున్నాయి. చెరువుల కింద సాగు చేపట్టే రైతులు ఇప్పటివరకు నీరు రాకపోవడంతో కనీసం నారుమడ్లు కాపాడుకోలేని పరిస్థితి నెలకొంది. డ్యాంలో నీళ్ల సమృద్ధిగా ఉండి దిగువ నుంచి వస్తున్న వరద నీటిని అంచనా వేస్తూ దిగువకు నీళ్ల వదులుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 144 చెరువులు ఉండగా కనీసం పది చెరువులు కూడా నింపుకోలేని దుస్థితి నెలకొంది. మూసీ పరివాహక ప్రాంతాలైన పోరెడ్డిగూడెంలోని గంబిరావు చెరువు, పాములపాడులోని నల్లచెరువు, కల్వలపాలెం, కామేపల్లి, రావులపెంట, ఆలగడప, అప్పలమ్మగూడెం చెరువులకు మాత్రమే నీరుచేరాయి. సాగర్ ఆయకట్టుకు అనుసంధానమైన చెరువులకు కొన్నింటికి ఫీడర్ ఛానల్ లేకపోవడంతో గొలుసుకట్టు చెరువులున్నా కాల్వలు సైతం ధ్వంసం కావడం, ఆక్రమణలకు గురి కావడంతో చెరువులు నింపే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో సుమారు 40వేల ఎకరాలకు నీరందకపోవడంతో రైతులు ఆలస్యంగా సాగు చేపడుతున్నారు. మేజర్ల ద్వారా నియోజకవర్గంలోని వజీరాబాద్, కృష్ణాపురం, ముల్కలకాల్వ మేజర్ల పరిధిలోని చెరువుల పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే ఉంది. అదే విధంగా నియోజకవర్గంలో పది చెక్‌డ్యాం ద్వారా నీరు స్టోరేజీ చేసుకున్నప్పటికీ మూసీ పరివాహక ప్రాంతంలో మాత్రం వంద శాతం నిండాయి. 144 చెరువుల్లో 14 చెరువులు పూర్తిగా నిండాయి. మిగతా 130 చెరువులు నీరు లేక వెలవెలబోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎడమకాల్వ ద్వారా చెరువులు నింపేందుకు ఫీడర్ చానళ్లు, కాలువలను పునరుద్ధరించి చెరువు కింద సాగు చేసుకునే రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

నామమాత్రపు రేట్లకే ఎన్నెస్పీ క్వార్టర్లు ఇప్పించాలి



సాంబశివరావుకు వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

మిర్యాలగూడ అర్బన్ : నామమాత్రపు రేట్లకే ఎన్ఎస్పీ క్యాంపు క్వార్టర్స్ కేటాయించాలని కోరుతూ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు రిటైర్డ్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఆయన నల్లగొండ పట్టణానికి వచ్చిన సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఎండీ సయ్యద్ నేతృత్వంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వానికి తమ సమస్యలను చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మోహన్‌రెడ్డి, గంగాధర్, ముత్తిలింగం, అచ్చాలు, రాజారత్నం, కుతుబుద్దిన్, బిక్షం, మురళి, భాస్కర్, లక్ష్మి తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం వన మహోత్సవం కార్యక్రమంలో సూర్యతేజ రైస్ మిల్ యాజమాన్యం 250 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



హాలియా : లూయిస్ డాగురె చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్స్



కొండమల్లేపల్లిలో..

హాలియా : ఉమ్మడి అనుముల మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనుముల మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ గౌరవ సలహాదారు నులక వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, గుండెబోయిన నాగరాజు, చందా రవీందర్ రెడ్డి, మహమ్మద్ అస్లాం, గద్దె సందీప్, గోపిశెట్టి మహేష్, ఎడవెల్లి గురువయ్య, నులక రాకేష్‌రెడ్డి, గురజాల మహేష్, విక్రమ్, శ్రీను, విజయ్, శ్రీధర్ యాదవ్, బూడిద బ్రహ్మం పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం 185 ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా రూపకల్పన సృష్టించిన లూయిస్ జాక్వెస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్‌డీ.పాషా, కోశాధికారి శంకర్, ఉపాధ్యక్షులు బి.రామకృష్ణ, జి.యాదగిరి, శ్రీనివాస్, ఆర్.సతీష్, ఎస్‌కె.పాషా, ఈ.రామకృష్ణ, ఆర్. వెంకటేష్, ఎం.మహేష్, ఆశీర్వాద్, పరమేష్, వెంకట్, మురళి, రాకేష్, నవకాం, యువస్, మల్లేష్, రజిత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

నేరేడుచర్ల : పట్టణంలో కోటిన్నర రూపాయల వ్యయంతో నిర్మించిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మాలాధరణ భక్తులు, దాతలు, ప్రముఖులు మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో సాంప్రదాయబద్ధంగా స్వామివార్ల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించారు. వేద పండుతులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, జొన్నబొట్ల కిశోర్ శర్మ బృందం ముందుగా గణపతి పూజ, మండప హోమాలు తదితర పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. ఈ మహోత్సవానికి నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, మిర్యాలగూడ మండలాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. 10 వేల మంది భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.



ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠిస్తున్న వేదపండితులు, పాల్గొన్న భక్తులు

అనుబంధాల ప్రతీక..రాఖీ పండుగ



మిర్యాలగూడ టౌన్: నాయకులకు రాఖీ కడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కవిత



దామరచర్లలో ఎస్ఎఫ్ఐ నాయకులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు రాఖీ పండుగ సందర్భంగా సోమవారం 'రాఖీ కట్టేందుకు ఆడపిల్లలను కాపాడుకుందాం' అనే పదాలను ప్లకార్డులపై ప్రదర్శించి, వినూత్న కార్యక్రమం చేపట్టారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ..

దామరచర్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు ఎస్ఎఫ్ఐ నాయకులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్‌కార్యదర్శి కుర్ర సైదానాయక్, మండల కార్యదర్శి వీరన్న నాయక్, శ్రీకాంత్, అంజి, దత్తు, రమేష్, ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : స్థానిక తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద బహుజనులకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు డాక్టర్ జాడీ, రాజు, అంజయ్య, శ్రీనయ్య ఉన్నారు.

నిందితులను శిక్షించాలి



మిర్యాలగూడ టౌన్: డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

మిర్యాలగూడ టౌన్ : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కత్తాలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన నిందితులకు శిక్ష పడాలని తెలంగాణ పాస్టర్ల అసోసియేషన్ డివిజన్ కమిటీ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ధీరావత్ హన్యానాయక్, సీహెచ్ జనార్దన్, సామాజిక వెత్త, డాక్టర్ జాడీ రాజు, వజ్జగిరి అంజయ్య, లింగయ్య యాదవ్, పాస్టర్లు దేవదానం, యాకోబు, దాసు, రాజేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ: కోల్‌కతాలో మెడికల్ కాలేజీ డాక్టర్‌పై సామూహికంగా లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద నిందితుల దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పబ్బు వీరస్వామి, గాదెపాక రమేష్, మదార్, యూసుఫ్, విశ్వనాథుల లెనిన్‌బాబు, డాక్టర్ కోటిలింగం, డి.పాందరి పాల్గొన్నారు.

21న భారత్ బంద్

మునుగోడు: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 21 చేపట్టే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యుడు సైదులు కోరారు. సోమవారం మునుగోడులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాలలకు మద్దతు ఇస్తూ ప్రతి వ్యాపారి తమ దుకాణాలను స్వచ్ఛందగా మూసివేయాలన్నారు. పార్టీలకు అతీతంగా మాలలు అంతా బంద్‌లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో తెలగమల్ల యాదగిరి, ఎన్నమల్ల వెంకట్, గాదరి దశరథ, రెడ్డిమల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ: పట్టణంలోని 13వ వార్డు విద్యుత్ నగర్ కాలనీకి చెందిన కీర్తి లలితకు రూ.20 వేలు, గుమ్మడవెల్లి శ్రీనివాస్‌కు రూ.60 వేలు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డిలకు కీర్తి లలిత, శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

నల్లగొండ టూటౌన్ : టైగర్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో నిర్వహించిన నాలుగో జాతీయస్థాయి ఓపెన్ కుంఫూ, కరాటే, తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో నల్లగొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందుకున్నారు. వివిధ విభాగాల్లో విద్యార్థులు గోల్డ్ మెడల్స్, బ్రాంజ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందుకున్నారు. ప్రతిభ కనబర్చినవారిని షావోలిన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ నాంపల్లి కనకారావు, పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

బదిలీపై వచ్చిన అధికారులకు సన్మానం



బదిలీపై వచ్చిన అధికారులతో అదనపు కలెక్టర్, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు

నల్లగొండ: జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన అధికారులను సోమవారం జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి మహ్మద్ అలీ, జాకీర్ అలీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

25న గంగమ్మ, పెద్దమ్మ జాతర

హుజూర్‌నగర్ : పట్టణంలో యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ, పెద్దమ్మ జాతర్లను ఈనెల 25వ తేదీన జరపాలని నిర్ణయించినట్లు యాదవ పెద్దలు తెలిపారు. సామవారం ఆయా అమ్మవార్ల మందిరాలను వారు సందర్శించి మాట్లాడారు. జాతరలో యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యాదవ పెద్దలు పెద్దగొల్ల జె.నరేందర్, బి.వెంకయ్య, సీహెచ్.వెంకటేశ్వర్లు, జె.అంజి, జె.మల్లయ్య, జె.నాగేశ్వర్‌రావు, జె.శంభయ్య, ఉదయ్, హరికృష్ణ, కొండలు, శ్రీనివాస్, జయరాం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ యాకుబ్‌పాషా అన్నారు. హుజూర్‌నగర్‌లో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వే, పారిశుద్ధ్య పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనంతరం పిచ్చి మొక్కల నివారణకు గ్లైపోసెట్ ద్రావణం పిచికారీ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



పరిసరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో మాస కల్యాణం



చెర్వుగట్టు ఆలయంలో మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సురేశ్‌శర్మ, సతీష్‌శర్మ, అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో చైర్మన్ మేకల అరుణ రాజిరెడ్డి, డైరెక్టర్‌లు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో..

నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణాన్ని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- కంపుకొడుతున్న మరుగుదొడ్లు
- ఎక్కడపడితే అక్కడే చెత్తాచెదారం
- ఇబ్బందులు పడుతున్న రోగులు



ఏరియా ఆస్పత్రిలో పైపులు ఊడిపోయి ఉన్న టాయిలెట్స్

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ డివిజన్‌లో అతిపెద్ద ఆస్పత్రిలో పారిశుద్ధ్య పడకేసింది. ఏరియా ఆస్పత్రిలో కంపు.. కామనే.! అనుకునేలా ఆస్పత్రిలో పారిశుద్ధ్య లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఓపీ విభాగం సమీపంలో ఉన్న మరుగుదొడ్లతో పాటు రోగుల వార్డుల్లో నుంచి వచ్చే దుర్వాసన ముక్కుపుటాలు అదిరే విధంగా కంపు కొడుతున్నాయి. ఓపీ విభాగంలో రోగులు చూపించుకునేందుకు వచ్చి ఆ దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతుండగా.. ఆస్పత్రిలో అడ్మిట్ అయిన రోగుల పరిస్థితి దారుణంగా ఉంది. ఈ దుర్వాసన రావడానికి ప్రధాన కారణం శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడమే అని రోగులు ఆరోపిస్తున్నారు. వాసన రాకుండా కనీసం ఫినాయిలు కూడా చల్లడం లేదని రోగుల వాపోతున్నారు. ఈ దుర్గంధంతో ఓపీ విభాగంలో చూసే వైద్యులు కూడా ఆ దుర్వాసనను పట్టించుకోకపోవడం ఆశ్చర్యం కలిస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగం తగ్గేందుకు ఆస్పత్రికి వస్తే.. ఈ దుర్వాసనతో ఉన్న రోగం పోవడం దేవుడెరుగు.. కొత్త రోగాలు వస్తాయోమోనని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పారిశుద్ధ్యానికి 18మంది సిబ్బంది..

కాగా ఆస్పత్రిలో పారిశుద్ధ్య మెరుగు పర్చేందుకు ఆస్పత్రిలో 18మంది కార్మికులను నియమించారు. అయినా ఈ దుస్థితికి కారణమేందో అర్థం కావడం లేదు. కనీసం రోగుల వార్డుల్లోనూ మరుగుదొడ్లు కంపుకొడుతుండడంతో ఇన్‌పేషెంట్ రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిని శుభ్రం చేసేందుకు నాసిరకం ఫినాయిల్ వాడుతూ ఒక్కోసారి ఏ ఫినాయిల్ లేకుండానే ఆస్పత్రిని శుభ్రం చేస్తున్నారు. దీంతో వార్డుల్లో టైల్స్‌కు అంటుకున్న జిడ్డు అట్టలు కట్టుకుని ఉంటుందని దీంతో దుర్వాసన వస్తుందని రోగులు ఆరోపిస్తున్నారు. ఎప్పటికప్పుడు ఆస్పత్రిలో పారిశుద్ధ్యాన్ని పరిశీలించాల్సిన ఉన్న వైద్యాధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం చూస్తే వారి పర్యవేక్షణ లోపం కనిపిస్తుందని రోగులు వారి బంధువులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ఆస్పత్రి ఆవరణలో రోగులకు ఉపయోగించిన సిరంజీలు, గాయాలను శుభ్రం చేసి దూది, కట్లు కట్టిన పట్టీలు, వైద్యులు ఉపయోగించిన గ్లౌజ్‌లు ఇలా బయో వేస్టేజీని ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా పడేస్తున్నారు. దీంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది.

అసహనం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్..

కాగా ఈ నెల 14న ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ కోసం వచ్చిన అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర ఆస్పత్రిలోని పారిశుద్ధ్యాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. స్వయంగా రోగుల వార్డుల్లోని మరుగుదొడ్లను పరిశీలించిన ఆయన శానిటేషన్ సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి శానిటేషన్ విషయంలో అలసత్వం వహిస్తే మీరు అక్కరలేదని హెచ్చరించారు. 'శానిటేసన్ ఇంత అధ్వానంగా ఉంటే మీరేం చేస్తున్నారని' ఆస్పత్రి సూపరిడెంట్‌ను ప్రశ్నించారు. తక్షణమే ఏరియా ఆస్పత్రిలో శానిటేషన సమస్యను పరిష్కరించాలని లేకుంటే అందరిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా శానిటేషన్ సిబ్బంది తమ తీరుమార్చుకుని పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ బాగాలేదు



ఏరియా ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ బాగాలేదు. గదులన్నీ దుర్వాసన వస్తున్నాయి. గతంలో ఏరియా ఆస్పత్రి బాగుండేది. ఐదారునెలలుగా ఎవరికి వారే అన్నట్లుగా సమస్యలు పట్టించుకోవడం లేదు. పారిశుద్ధ్య సిబ్బందిని అడిగితే ఇట్లనే ఉంటది అంటున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య సమస్య పరిష్కరించాలి.

ధనావత్ లచ్చీరాంనాయక్, త్రిపురారం

రోగులకు ఇబ్బంది లేకుండా చూస్తాం



ఆస్పత్రుల్లో అపరిశుభ్ర వాతావరణం లేకుండా, వార్డులు సైతం బాగుండేలా చర్యలు తీసుకొని రోగులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. ఓపీ సమీపంలో ఉన్న వాష్‌రూంలను కూడా శుభ్రంగా ఉంచేలా సిబ్బందితో మాట్లాడి దుర్వాసన రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటాం.

\- శ్రీనివాస సమరథ్, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్,